తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY
సంపుటి : 22 సంచిక : 277 | శనివారం సెప్టెంబర్ 14 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

ఎట్టకేలకు బెయిల్.. జైలు నుంచి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ విడుదల..

2 లో..

ఇదండీ..కబురు..





# అరెకపూడి గాంధీ ఇంటి వరకు ర్యాలీకి పిలుపు

## ఎక్కడి కక్కడే బిఆర్ఎస్ నేతల హౌజ్ అరెస్ట్

## కోకాపేటలో హరీష్ రావును ఇంట్లోనే నిర్బంధం



కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 13

బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మొదలైన చర్చ కొనసాగుతూనే ఉంది. వరుసగా రెండోరోజూ వ్యవహారం సాగింది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో పలువురు భారాస నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ ఇంటికి ర్యాలీగా వెళ్లి సమావేశం నిర్వహిస్తామని భారాస నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. కోకాపేటలోని నివాసంలో మాజీ మంత్రి హరీశ్‌రావును గృహనిర్బంధం చేశారు. గురువారం సీపీ కార్యాలయం వద్ద జరిగిన తోపులాటలో తన భుజానికి గాయమైందని.. ఆస్పత్రికి వెళ్తానని ఆయన చెప్పగా పోలీసులు నిరాకరించారు. తామే ఆస్పత్రికి తీసుకెళ్తామంటూ అడ్డుకున్నారు. హరీశ్‌రావు నివాసం లోపలికి వెళ్లకుండా మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం వారిద్దరినీ అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. మరోవైపు శ్రీనగర్ కాలనీలోని ఇంట్లో సబితా ఇంద్రారెడ్డిని, వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్టు చేశారు.

తరువాయి పేజి 2లో



# హరీశ్‌రావు సహా భారాస ముఖ్య నేతల హౌస్ అరెస్టు

నగరంలో పలువురు భారాస ముఖ్యనేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 13

నగరంలో పలువురు భారాస నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ ఇంటికి ర్యాలీగా వెళ్లి సమావేశం నిర్వహిస్తామని భారాస నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. కోకాపేటలోని నివాసంలో మాజీ మంత్రి హరీశ్‌రావును గృహనిర్బంధం చేశారు. గురువారం సీపీ కార్యాలయం వద్ద జరిగిన తోపులాటలో తన భుజానికి గాయమైందని.. ఆస్పత్రికి వెళ్తానని ఆయన చెప్పగా పోలీసులు నిరాకరించారు. తామే ఆస్పత్రికి తీసుకెళ్తామంటూ అడ్డుకున్నారు

తరువాయి పేజి 2లో



## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. 8మంది మృతి



కబురు న్యూస్, చిత్తూరు: సెప్టెంబర్ 13

చిత్తూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చిత్తూరు-బెంగళూరు ప్రధాన రహదారిపై పలమనేరు నియోజకవర్గ పరిధిలోని మొగిలి ఘాట్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనా స్థలిలోనే ఆరుగురు మృతి చెందగా, ఆసుపత్రిలో ఇద్దరు మృతి చెందారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పలమనేరు వైపు నుంచి తిరుపతికి వస్తున్న ఆర్టీసీ బస్సు, లారీ ఒకదానికొకటి ఢీకొని మరో టెంపోపైకి దూసుకెళ్లడంతో ప్రమాదం జరిగింది.

# నిబంధనలు లేకుండా తక్షణ సాయం విడుదల చేయండి

తెలంగాణలో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.



కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 13

తెలంగాణలో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరద నష్టం అంచనాపై సచివాలయంలో కేంద్ర బృందంతో ఆయన సమావేశమయ్యారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలన్నారు. రాష్ట్రంలో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధుల విడుదలకు విజ్ఞప్తి చేశారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

## తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలపై శ్రీవారి భక్తులను అనుమతించాలి: పాయల్ శంకర్

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 13

- తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలపై భక్తులను అనుమతించాలని ఏపీ సీఎం చంద్రబాబును ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు.



2 లో

# గణేశ్ నిమజ్జనం..

## 25 వేల మందితో బందోబస్తు: సీపీ



కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 13

- నగరంలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ


2 లో



# తెలుగు రాష్ట్రాలకు రెండు కొత్త వందేభారత్ రైళ్లు

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 13

- తెలుగు ప్రజలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు.
- ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు.
- నాగ్‌పూర్ - హైదరాబాద్, దుర్గ్ - విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి.
- దిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.



తరువాయి పేజి 2లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# అరెకపూడి గాంధీ ఇంటి వరకు ర్యాలీకి పిలుపు

మొదటిపేజీ తరువాయి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును గృహనిర్బంధం చేశారు. కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే వివేకానంద నివాసం, క్యాంపు ఆఫీసు వద్ద పోలీసులు మోహరించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటి నుంచి భారాస నేతలు ర్యాలీగా బయల్దేరాలని నిర్ణయించారు. దీంతో ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి నివాసాల వద్ద కూడా భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అరెకపూడి గాంధీ నివాసానికి బయల్దేరిన కౌశిక్‌రెడ్డి, శంభీపూర్ రాజును పోలీసులు అడ్డుకున్నారు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఇంటికి వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని.. దానం నాగేందర్‌ను ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. అక్కడికి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోకాపేటలోని హరీష్ రావు నివాసంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. ఆయనను కలవడానికి వస్తున్న బీఆర్ఎస్ నేతలను ఎవరినీ అనుమతించడం లేదు. మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎమ్మెల్సీ శంభీపూర్ నివాసానికి బయలుదేరిన మల్లారెడ్డిని ఇంటి వద్దనే పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలువురు బీఆర్ఎస్ నేతలను అరెస్టులు చేశారు. హైదరాబాద్ వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేశారు. కరీంనగర్ నగర అధ్యక్షుడు హరిశంకర్, జగిత్యాల మాజీ జెడ్పీ చైర్మన్ భర్త సురేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రవీణ్‌లను అరెస్టులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ శ్రేణులను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా, బీఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యేపై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ, వారి అనుచరులు, కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## సంపాదకీయం

# ఆసక్తికరమైన పోరు

జమ్మూ– కశ్మీర్‌లో తొలి విడత పోలింగ్‌కు మరొక్క వారమే మిగిలింది. హర్యానాలో నామినేషన్ల దాఖలుకు గడువు నేటితో ముగియనుంది. ఈ పరిస్థితుల్లో కశ్మీర్‌లో ప్రచారం ఊపందుకుంటుంటే, హర్యానాలో అభ్యర్థుల ఖరారు తుది అంకానికి చేరింది. కశ్మీర్‌ను అటుంచితే... కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ల మధ్య సీట్ల సర్దుబాటు విఫలమవడంతో హర్యానా ఆసక్తి రేపుతోంది. బహుముఖ పోటీ అనివార్యమయ్యేసరికి పరిస్థితి సంక్లిష్టంగా మారింది.ఆప్ ఒంటరి పోరుకు దిగడమే కాక, మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో కలాయత్ లాంటి చోట్ల గెలిచిన ఊపుతో, సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్న స్థానాల్లో అభ్యర్థుల్ని నిలిపి, పట్టణ ప్రాంతాలకే కాక మిగతా చోట్లకూ తన ఉనికిని విస్తరించు కోవాలని సాహసిస్తోంది. వీధికెక్కి పోరాడినా, లైంగిక వేధింపుల సమస్యను పరిష్కరించని కేంద్ర సర్కార్ వైఖరితో విసిగిన రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజ్‌రంగ్ పూనియాలు కాంగ్రెస్‌లో చేరడంతో రాజకీయం మరింత వేడెక్కింది. మహిళా రెజ్లర్లపై జనంలో సానుభూతి, పాలకుల నిర్లక్ష్యంతో రైతుల ఆగ్రహం, జాట్లు సహా వివిధ వర్గాల్లో అసంతృప్తి మధ్య అధికార బీజేపీ ఎదురీదుతోంది.మొత్తం 90 స్థానాలకు గాను కాషాయపార్టీ ఇప్పటికే 87 స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించింది. మిగతా 3 స్థానాలను హర్యానా లోక్‌హిత్ పార్టీ (హెచ్‌ఎల్పీ) లాంటి చిరు మిత్రపక్షాల కోసం అట్టి పెట్టింది. అభ్యర్థుల ప్రకటనపై పార్టీలో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. తొలి విడత అభ్యర్థుల జాబితా ప్రకటనతోనే అసంతృప్తి జ్వాలలు రగిలినా, రెండో విడత జాబితా కూడా ప్రకటించేసరికి అది మరింత పైకి ఎగసింది. పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకూ, మంత్రులకూ, మాజీ మంత్రులకూ టికెట్లు నిరాకరించేసరికి సమస్య పెద్దదైంది. పార్టీ రాష్ట్ర శాఖ ఆఫీస్ బేరర్ల మొదలు పలువురు సీనియర్ నాయకులు రాజీనామా చేయడం గమనార్హం. బీజేపీ హర్యానా శాఖ వైస్ ప్రెసిడెంటైన మాజీ డిప్యూటీ స్పీకర్, అలాగే రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, కొందరు మంత్రులు, మాజీ మంత్రులు సైతం అసెంబ్లీ టికెట్ దక్కలేదని కినుక వహించి, పార్టీని వీడారంటే పరిస్థితిని అర్థం చేసు కోవచ్చు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అసలైన కార్యకర్తల్ని నిర్లక్ష్యం చేసి, పనిచేయనివారికీ, అసలు ఆ నియోజకవర్గ పౌరులే కానివారికీ సీట్లు కేటాయిస్తోందని సొంత పార్టీ వారే ఆరోపిస్తున్నారు. నిజానికి ఇతర వెనుకబడిన కులాలకు (ఓబీసీ) చెందిన నయబ్ సైనీని కొంతకాలం క్రితం సీఎంను చేశాక హర్యానాలో పార్టీ గ్రాఫ్ కొంత పెరిగింది. ఇప్పుడూ సైనీనే సీఎం అభ్యర్థిగా చూపుతూ బీజేపీ ఎన్నికలకు వెళుతోంది. అయితే, ఆచరణలో మాత్రం ఆయన ప్రమేయం పెద్దగా లేకుండానే బీజేపీ టికెట్ల కేటాయింపు ప్రక్రియ జరిగిపోయిందని చెబుతున్నారు. ఏళ్ళ తరబడిగా పార్టీ కోసం పనిచేస్తున్నవారిని కాదని కొత్తవారికీ, ఇతర పార్టీల నుంచి ఫిరాయించి వచ్చిన వారికీ బీజేపీ పట్టం కట్టడం సైతం రేపు ఎన్నికల్లో పార్టీని కొంత దెబ్బ తీయవచ్చు. దానికి తోడు పార్టీలో అంతర్గత విభేదాలు, ఆశావహ సీఎం అభ్యర్థుల తాకిడి ఉండనే ఉన్నాయి.

# ఎట్టకేలకు బెయిల్.. జైలు నుంచి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ విడుదల..



ఎట్టకేలకు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ దక్కింది. సుప్రీం బెయిల్ మంజూరు చేసింది. మద్యం విధానానికి సంబంధించిన అవకతవకల వ్యవహారంలో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహార్ జైలు నుంచి బయటకు రానున్నారు. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు.. బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఇటీవల విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది. రూ.10లక్షల పూచీకత్తు, ఇద్దరు షూరిటీలతో ఈ బెయిల్ మంజూరుచేసింది. కేసు గురించి బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశించింది. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లొద్దని, అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయొద్దని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ అరెస్టుపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సుదీర్ఘంగా నిర్బంధించడం అంటే.. వ్యక్తి హక్కులను హరించినట్లే. ఈ కేసులో అరెస్టు సరైందే అయినప్పటికీ.. చేసిన సమయం మాత్రం సరిగా లేదు. ఈడీ కేసులో బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ అరెస్టు చేయడం సమంజసం కాదని కోర్టు వ్యాఖ్యానించింది. ప్రతీ వ్యక్తికి 'బెయిల్ అనేది నిబంధన.. జైలు మినహాయింపు'గా ఉండాలి అని మరోసారి వెల్లడించింది. సీబీఐ పంజరంలో చిలుక కాదని నిరూపించుకోవాలని వ్యాఖ్యానించింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు దిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది. కానీ, దీనిపై ఈడీ అభ్యంతరం వ్యక్తంచేయడంతో మరుసటి రోజే దిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈడీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు నుంచి బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ ఆయనను అరెస్టు చేసింది. దీంతో ఈడీ కేసులో ఊరట లభించినప్పటికీ.. ఆయన సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉండాల్సి వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విడుదలయ్యారు.

# తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలపై శ్రీవారి భక్తులను అనుమతించాలి: పాయల్ శంకర్

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలపై భక్తులను అనుమతించాలని ఏపీ సీఎం చంద్రబాబును ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. తెలంగాణలో తితిదే నిర్వహించే కార్యక్రమాలను పెంచాలని కోరారు. ఇదే విషయాన్ని గత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో తితిదే కల్యాణ మండపాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారని పాయల్ శంకర్ తెలిపారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు చొరవ చూపి తమ రాష్ట్రంలో తితిదే కార్యక్రమాలు నిర్వహించేలా నిధులు కేటాయించాలని కోరారు. మరోవైపు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# రష్యాలో గూఢచర్యం ఆరోపణలు

### ఆరుగురు బ్రిటన్ దౌత్యవేత్తలను బహిష్కరణ



గూఢచర్యం ఆరోపణలతో మాస్కోలోని ఆరుగురు బ్రిటన్ దౌత్యవేత్తలను బహిష్కరించినట్లుగా రష్యా భద్రతాధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... బ్రిటన్ రాయబార కార్యాలయంలోని ఆరుగురు దౌత్యవేత్తలు రష్యాకు సంబంధించిన సైనిక, పాలనాపరమైన సమాచారాన్ని తమ శత్రు దేశాలకు చేరవేస్తున్నట్లుగా ఆధారాలు లభ్యమయ్యాయి. దీనివల్ల రష్యన్ ఫెడరేషన్ భద్రతకు ముప్పు పొంచి ఉన్నట్లుగా భావించి వెంటనే వారి అక్రిడిటేషన్లు రద్దు చేసినట్లు మాస్కో అధికారులు పేర్కొన్నారు. 'ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫ్ రష్యా బ్రిటిష్ ఎంబసీ రాజకీయ విభాగానికి చెందిన ఆరుగురు సభ్యులు గూఢచర్యానికి పాల్పడినట్లుగా ఆధారాలు సమర్పించింది. అయితే ఇప్పటివరకు లండన్‌కు, రష్యాకు మధ్య ఉన్న స్నేహపూర్వక చర్యల కారణంగా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా దౌత్యవేత్తలను బహిష్కరించాం' అని రష్యన్ అధికారులు పేర్కొన్నారు. ఈవిషయంలో ఇతర బ్రిటన్ దౌత్యవేత్తల ప్రమేయం ఉందని తెలిస్తే వారిని కూడా బహిష్కరిస్తామని పేర్కొన్నారు. మాస్కోలోని బ్రిటీష్ రాయబార కార్యాలయం దౌత్య ఒప్పందాల గురించే కాక దేశానికి నష్టం కలిగించే గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో పాటు దేశ ప్రజలకు హాని కలిగించాలనే ఉద్దేశపూర్వక చర్యలకు ఒడిగడుతున్నట్లుగా రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై మాస్కోలోని బ్రిటన్ రాయబార కార్యాలయం నుంచి ఎటువంటి స్పందన లేదు. స్పందించలేదు.కాగా గూఢచర్యం ఆరోపణలతో రష్యా రాయబార కార్యాలయంలోని రక్షణ వ్యవహారాలను పర్యవేక్షించే ఓ అధికారిని బ్రిటన్ ఇటీవల బహిష్కరించింది. తమ దేశంలో రష్యా నిఘా కార్యకలాపాలను ఈ అధికారి పర్యవేక్షిస్తున్నారని బ్రిటన్ హోంశాఖ కార్యాలయం తెలిపింది. ఈవిషయంలో రష్యా రాయబారికి కూడా సమన్లు పంపి.. ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# హరీశ్‌రావు సహా భారాస ముఖ్య నేతల హౌస్ అరెస్టు

మొదటిపేజీ తరువాయి

హరీశ్‌రావు నివాసం లోపలికి వెళ్లకుండా మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం వారిద్దరినీ అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు.

మరోవైపు శ్రీనగర్ కాలనీలోని ఇంట్లో సబితా ఇంద్రారెడ్డిని, వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్టు చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును గృహనిర్బంధం చేశారు. కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే వివేకానంద నివాసం, క్యాంపు ఆఫీసు వద్ద పోలీసులు మోహరించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటి నుంచి భారాస నేతలు ర్యాలీగా బయల్దేరాలని నిర్ణయించారు. దీంతో ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి నివాసాల వద్ద కూడా భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

అరెకపూడి గాంధీ నివాసానికి బయల్దేరిన కౌశిక్‌రెడ్డి, శంభీపూర్ రాజును పోలీసులు అడ్డుకున్నారు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఇంటికి వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని.. దానం నాగేందర్‌ను ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. అక్కడికి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వయో వృద్ధులకు మోదీ ఆపన్న హస్తం

వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారని కేంద్రమంత్రి తెలిపారు. "70 ఏళ్లు దాటిన వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించారు. పేద, ధనిక తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు లబ్ధి చేకూరనుంది. వచ్చే రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి జరగనుంది. 70 ఏళ్లు దాటిన వయో వృద్ధులందరికీ.. ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్-అప్ కవర్ ఇవ్వనుంది. కేంద్రం నిర్ణయంతో.. వయోవృద్ధుల్లో హర్షం నెలకొంది. వయోవృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# గణేశ్ నిమజ్జనం..

## 25 వేల మందితో బందోబస్తు: సీపీ



మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఇప్పటికే అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఖైరతాబాద్ మహాగణపతిని మధ్యాహ్నం 1.30 గంటల్లోపు నిమజ్జనం చేసేలా నిర్వాహకులతో చర్చించామని.. దానికి వాళ్లు అంగీకరించారని తెలిపారు. నగర వ్యాప్తంగా అన్ని రకాల విగ్రహాలు కలిపి సుమారు లక్ష వరకు ఉండొచ్చన్నారు. 17న వేల సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనం కానున్నాయన్నారు. తిలకించేందుకు పెద్ద ఎత్తున నగరవాసులు హుస్సేన్‌సాగర్ పరిసరాలకు వస్తారని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని సీపీ వివరించారు.

# కంటిమీద కునుకు లేకుండా చేస్తోన్న చిరుతలు.. 25 మంది మృతి..!

ఒకవైపు తోడేళ్ల గుంపు మరోపక్క చిరుతలు( ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాను తోడేళ్ల గుంపు వణికిస్తోన్న తరుణంలో బిజ్నోర్ జిల్లా ప్రజల గురించి ఓ విషయం వెలుగులోకి వచ్చింది. జనావాసాల సమీపంలో చిరుతల సంచారం, దాడుల కారణంగా వారంతా ఏడాదిన్నరగా నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. 85 గ్రామాల్లో 60వేల మంది ప్రజలను చిరుతలు వణికిస్తున్నాయి.

బిజ్నోర్ సమీపంలో 500వరకు చిరుతలు ఉన్నాయని యూపీ అటవీ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. బిజ్నోర్‌కు చెందిన పిలానా ప్రాంతం ఎప్పుడూ జనాలతో కళకళలాడుతూ ఉండేది. ఇప్పుడు వారంతా సాయంత్రం ఐదుకాగానే ఇంటికి చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఓ జాతీయ మీడియా కథనం పేర్కొంది. "మా ఊరికి 15 కి.మీ.దూరంలో దట్టమైన అడవిలో చిరుతలు ఉంటాయి. అదేం మాకు కొత్త విషయం కాదు. కానీ 2023లో మా ప్రాంతంలో జరిగిన చిరుతదాడితో పరిస్థితి మొత్తం మారిపోయింది. ఆ దాడులు సర్వసాధారణమవడంతో మా



జీవనశైలి తారుమారయింది" అని స్థానికుడు ఒకరు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇది ఆ ఒక్క గ్రామం పరిస్థితి మాత్రమే కాదని గుర్తించిన అధికారులు బిజ్నోర్‌లోని సుమారు 85 గ్రామాలను హైపర్ సెన్సిటివ్ కేటగిరీలోకి చేర్చారు. అవన్నీ అటవీ ప్రాంతానికి 8 కి.మీ. నుంచి 15 కి.మీల దూరంలోనే ఉన్నాయి. మ్యాన్ ఈటర్ చిరుతల ను బంధించేందుకు కట్టుదిట్ట చర్యలు చేపడుతున్నప్పటికీ.. స్థానికులకు మాత్రం ఇంతవరకు ఎలాంటి ఊరట లభించలేదు. వాటిని బంధించేందుకు 107 పంజరాలను ఏర్పాటు చేశారు. పొలాలకు వెళ్లేప్పుడు ఒక్కరే వెళ్లొద్దని, ఫోన్లు, రేడియోల్లో పెద్ద శబ్దంతో పాటలు పెట్టుకోవాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. చీకట్లో బయటకు వెళ్లొద్దని హెచ్చరించారు. ప్రస్తుతం ఈ ప్రయత్నాలన్నీ కొనసాగుతున్నప్పటికీ.. ఆగస్టు 29న మరో వ్యక్తి మ్యాన్ ఈటర్ చిరుత దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. దాంతో ఏడాదిన్నర కాలంలో మృతుల సంఖ్య 25కు చేరడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది.

ఇదిలా ఉంటే.. మరోపక్క తోడేళ్ల దాడులు ఉత్తర్‌ప్రదేశ్‌లో కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. దాంతో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం 'ఆపరేషన్ భేడియా' పేరిట వాటిని బంధిస్తోంది. వీటి దాడుల్లో బహరాయిచ్ జిల్లాలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్








**- పదవులు శాశ్వతం కాదు ప్రజలే శాశ్వతం.... మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్**

కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 13

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ కేవలం అధికారం చెలాయించడానికి ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను అనైతికంగా పార్టీలో చేర్చుకొని ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేయడం సరికాదని మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ అన్నారు. గురువారం అర్ధరాత్రి నుండి బాన్సువాడ పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాద్ వెళుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ మాట్లాడుతూ హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై శేర్ లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వారి అనుచరులు దాడులు చేయడం అనైతిక చర్య అని పోలీసులు సంఘటనను ప్రేక్షకులుగా చూస్తూ ఉన్నారన్నారు. రాజకీయంలో పదవులు ఎప్పటికీ శాశ్వతం కాదని అధికారం ఉంది కదా అని రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన వారిని తెలంగాణ సమాజం ప్రతి అంశాన్ని గమనిస్తుందని ప్రభుత్వానికి చెంపపెట్టు పెట్టే విధంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా పార్టీ మారిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ స్వార్ధ రాజకీయ ప్రజల కోసమే పార్టీలు మారారని, ప్రజల కోసం నియోజకవర్గాల అభివృద్ధి కోసమని డొంక తిరుగుడు మాటలు మాట్లాడుతూ ఇంకెన్ని రోజులు ప్రజలను పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో గెలిచి చూపించాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, మోచి గణేష్, రమేష్ యాదవ్, చాకలి సాయిలు, మొగులయ్య, మౌలా, కృష్ణారెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన భాజప శ్రేణులు



కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 13

బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం బాన్సువాడ బిజెపి శాఖ ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ దేశ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు తుప్తీ ప్రసాద్, పాశం భాస్కర్ రెడ్డి, కోణాల గంగారెడ్డి, సాయి రెడ్డి, జీవన్, అనిల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు... డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్



కబురు న్యూస్ కోటగిరి సెప్టెంబర్ 13

కోటగిరి మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ సహకారంతో నిధులు మంజూరు చేసినందుకు వారికి డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నిర్మాణానికి 15 లక్షలు, మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల అదనపు గదులకు 12 లక్షలు, కూటగల్లి ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదులకు 20 లక్షలు మంజూరు చేయడంతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో నిధులు లేక కోటగిరి మండల కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ ,పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతికి ఘనంగా నివాళులర్పించిన సిపిఎం నాయకులు

కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 13

సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి విప్లవ ఉద్యమానికి తీరనిలోటని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ అన్నారు. శుక్రవారం వర్ని మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నన్నేసాబ్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి నమ్మిన సిద్ధాంతం కోసం విద్యార్థి దశ నుండి తుది శ్వాస వరకు బడుగు బలహీన, కార్మిక, శ్రామిక, పేద ప్రజల బతుకుల్లో వెలుగులు తేవాలని సమ సమాజ నిర్మాణం కోసం విప్లవ ఉద్యమాలు చేపట్టిన నిబద్ధత



కలిగిన గొప్ప నాయకుడని కొనియాడారు. పార్టీ కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడవాలని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల మల్లేష్, గంగాధర్, సాయిబాబా, సాయిలు, మారయ్య, సాయి, లింగం, గంగారం తదితరులు పాల్గొన్నారు

## పెట్టుబడి రాయితీ మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కబురు న్యూస్ కామారెడ్డి సెప్టెంబర్ 13

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టి - ప్రైడ్ పథకం క్రింద పెట్టుబడి రాయితీ మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఐ - పాస్ క్రింద నలుగురు ఎస్సీ లబ్ధిదారులకు 13 లక్షల 89 వేల 491 రూపాయలు, ఎనిమిది మంది ఎస్టీ లబ్ధిదారులకు 23 లక్షల 80 వేల 529 లు పెట్టుబడి రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ లాలు నాయక్, ఎల్.డి.ఎం. రవికాంత్, సంక్షేమ అధికారిని రజిత, మున్సిపల్ కమీషనర్ సుజాత, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా భూగర్భ శాఖాధికారి సతీష్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు

**- పీడియాట్రిక్ డాక్టర్ రమణ దన్నపనేని యూకే వైద్య బృందం ఆధ్వర్యంలో శస్త్ర చికిత్సలు...**

కబురు న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 13

గుండె సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిమ్స్ లో ఉచితంగా వైద్య సేవలందించేందుకు యూకే బృందం నిమ్స్ ఆస్పత్రికి రానుందని శుక్రవారం ఆస్పత్రి సంచాలకులు ప్రొఫెసర్ నగరి బీరప్ప వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూకేలో స్థిరపడిన డాక్టర్ రమణ దన్నపనేని ఆధ్వర్యంలో ప్రతీ ఏటా వారం రోజుల పాటు నిమ్స్ భాగస్వామ్యంతో గుండె




సమస్యలున్న చిన్నారులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఈ నెల 22 నుంచి 28 తేది వరకు గుండెకు రంధ్రం, ఇతర గుండె సమస్యలతో బాధపడుతున్న చిన్నారులు ఎవరైనా ఆస్పత్రికి వచ్చి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించుకోవాలన్నారు.డాక్టర్ రమణ దన్నపనేని సారథ్యంలో వైద్యులు ఫిల్ ఆర్నోల్డ్, గీతా హలిఘేరి, ఆనంద్ వాఘ్, నాగ కిశోర్ పుప్పాల, బ్రాన్ అటాండి ఓగొటో, పెర్ఫ్యూజనిస్టు చెల్లప్పన్, నర్సులు లారా బ్లాక్‌బార్న్, సలోమా సాంద్ర, కేటీ కరోలన్, దేవిడ్ ఉంగరి, వైద్య సిబ్బంది శస్త్ర చికిత్సలో పాల్గొంటారు. నిమ్స్ కార్డియోథొరాసిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ అమరేశ్వరరావు, సీనియర్ వైద్యులు గోపాల్, వైద్య సిబ్బంది సమన్వయంతో నిర్వహణ కొనసాగుతుందని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గుండె సమస్యలున్న చిన్నారులుంటే పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి కార్డియో థొరాసిక్ వైద్యుల్ని సంప్రదించాలని డైరెక్టర్ తెలిపారు.

## నిమజ్జన ఏర్పాట్ల పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్

కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 13

బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను శుక్రవారం సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిమజ్జన శోభయాత్ర సందర్భంగా ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. శోభాయాత్ర సందర్భంగా విద్యుత్ అధికారులు అలసత్వం వహించకుండా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, విద్యుత్ అధికారులు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 13

బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువులో జరిగే గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కమిషనర్ శ్రీహరి రాజులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు, గణేష్ మండప నిర్వాహకులు అధికారులకు పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సుగౌండ, మున్సిపల్ సిబ్బంది సతీష్ తదితరులు పాల్గొన్నారు

## నేడు పదవి బాధ్యతలు స్వీకరించనున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 13

రాష్ట్ర వ్యవసాయ సలహాదారునిగా మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్ ఉద్యానవన శాఖ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సలహాదారునిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిల్వర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్న ప్రసాదం...





కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్ 13..

బోధన్ పట్టణంలో సిల్వర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని నర్సీ రోడ్ లో గల సిల్వర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకునికి మండప నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## సాలూర మండల తహసీల్దారుగా శశిభూషణ్...



కబురు న్యూస్, బోధన్,సెప్టెంబర్13..

బోధన్ నియోజకవర్గం సాలూర మండల నూతన తహసీల్దార్ గా శశి భూషణ్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నియోజకవర్గ ఎన్నికల సమయంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తించి సాలూర మండలానికి బదిలీపై వచ్చి తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. రెవెన్యూ సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే విషయంలో ముందుండాలని ఆయన సూచించారు.

## శ్రీ చక్రేశ్వర శివ మందిరం హుండీ లెక్కింపు...



కబురు న్యూస్, బోధన్,సెప్టెంబర్13..

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరం హుండీ లెక్కింపు నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ కమల, ఈఓ రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో శ్రావణ మాసానికి సంబంధించిన హుండీ లెక్కించారు. చేపట్టిన హుండీ లెక్కింపు ద్వారా 86,653 రూపాయల నగదు ఆదాయం సమకూరినట్టు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికాంత్ చారి, జేఏవో రాములు, ఆలయ ప్రధానార్చకులు గణేశ్ శర్మ, మహేశ్ శర్మ, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల 28న లోక్ ఆదాలత్...





కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్13..

బోధన్ కోర్టులో ఈనెల 28న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు కోర్టు అధికారులు వెల్లడించారు. శుక్రవారం బోధన్ లోని కోర్టులో పరిష్కరించడానికి వీలుగా ఉన్న క్రిమినల్ కేసుల గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డివిజన్ లోని క్రిమినల్ కేసుల గురించి పోలీసు అధికారులను న్యాయ మూర్తులు అడిగి తెలుసు కున్నారు. లోక్ అదాలత్ లో అనేక కేసులు పరిష్కారం అవుతున్నాయని ఆ దిశగా అధికారులు ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చి కేసులు పరిష్కారం అయ్యేలా లోక్ అదాలత్ ను వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశం లో న్యాయ మూర్తులు రవికుమార్, అజయ్ కుమార్, పూజిత, సాయి శివ ల తో పాటు, ఏపీపీ సమ్మయ్య, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేసిన మున్సిపల్ చైర్మన్



కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 13

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆరులైన మహిళలకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కమిషనర్ శ్రీహరి రాజు తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ సబ్సిడీతో పేద మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సు గౌండ, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

కబురు న్యూస్,మూపాల్,సెప్టెంబర్ 13 :



రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మోపాల్ మండలం కంజర మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె. సత్యనాథ్ రెడ్డి తెలిపారు.ఈ నెల 14 వ తేదిన వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు మనోజ్ ,ప్రమోద్ ఇద్దరు విధ్యార్థులు పాల్గొంటున్నారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడిగా వడ్ల శేఖర్



కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 13

బాన్సువాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడిగా వడ్ల శేఖర్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వద్ద శేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వబ్రాహ్మణుల సమస్యలపై సభ్యులతో కలిసి పోరాటం చేస్తానన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 13

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై గురువారం శేర్ లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడికి నిరసనగా మాజీమంత్రి సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీష్ రావు ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాద్ వెళుతున్న బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలోపార్టీ సినియర్ నాయకులు పిప్పిరి వెంకటి, జూకంటి ప్రభాకర్ రెడ్డి, మల్లన్నగారి భూంరెడ్డి, కౌన్సిలర్లు నజీరోద్దిన్, పిట్ల వేణుగోపాల్, గెరిగంటి లక్ష్మినారాయణ, సంగి మోహన్, అన్నారం నరేష్ రెడ్డి,షౌకత్ తదితరులున్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు...



**కబురు న్యూస్, బోధన్ సెప్టెంబర్ 13..**
నియోజవర్గం సాలూర మండలంలోని జాడి జమాల్పూర్ గ్రామంలో రైతు మిత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణ నాథునికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మాజీ జిల్లా అధ్యక్షులు శంకర్, బోధన్ మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు దేశాయ్, ఎన్ డిసిసిబి జిల్లా డైరెక్టర్ గిర్ధవర్ గంగారెడ్డి, సాలూర మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గోగినేని నరేంద్రబాబు, రైతు నాయకుడు గంగారం తదితరులు పాల్గొన్నారు.

## ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి పూజలు నిర్వహించిన కలెక్టర్





**కబురు న్యూస్,నిజామాబాద్,సెప్టెంబర్ 13 :**
వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం(కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా పూజాదికాలు నిర్వహించి ప్రసాద వితరణ గావించారు.రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు.శుక్రవారం నాటి పూజలలో జిల్లా పాలనాధికారి పాల్గొని,ప్రసాదాన్ని స్వీకరించారు. పూజా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్,ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్,రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి,కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్,కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గల్లీ గణేష్ మండలి వద్ద అన్నదాన కార్యక్రమం



**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 13**
బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో గల్లీ గణేష్ మండలి వద్ద శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించారు.భక్తులు ఉదయాన్నే గణనాదునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో యువకులు భాస్కర్, ప్రవీణ్, మహేందర్, సాయి కృష్ణ, సురేష్, ప్రవీణ్,గోపీ, శ్రీను, విరభద్రప్ప, సాయిరాం, ప్రసాద్ గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట పోలీస్ స్టేషన్ కు బదిలీపై విచ్చేసిన నూతన ఎస్ ఐ చైతన్య రెడ్డి ని ఘనంగా సన్మానించిన

### బొమ్మల మైసయ్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర నాయకులు బొమ్మల బాలమని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

**కబురు న్యూస్, దినపత్రిక మెదక్ జిల్లా ప్రతినిధి.**
మెదక్ జిల్లా చేగుంట మండలం చేగుంట పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ చైతన్య రెడ్డి శాలువాతో సన్మానించి, ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత, ప్రధమ న్యాయశాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేయడం జరిగింది,




మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మల మైసయ్య, తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాయిలాపురం నాగమణి, మాలల హక్కుల సాధన సమితి చేగుంట మండల అధ్యక్షులు చింతకింది బాల ఎల్లం. చేగుంట నూతనంగా వచ్చిన ఎస్ఐ చైతన్య రెడ్డి ని కలిసి చేగుంట మండలానికి సంబంధించిన విషయాలపై చర్చించడం జరిగింది, ఎస్ఐ చైతన్య రెడ్డి గారి దృష్టికి పలు సమస్యలను తెలియజేస్తూ బడుగు బలహీన వర్గాలకు తక్షణమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మండలంలో పౌర హక్కుల దినాన్ని నిర్వహించి బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కొరకు ప్రత్యేక సమావేశాల ద్వారా చట్టాలను పరిచయం చేస్తూ న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగింది,
మండలంలోని ఏ సమస్య అయినా త్వరగా పరిష్కరిస్తానని
ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులను వెంటనే అరికడతామని ఎస్ఐ చైతన్య రెడ్డి అన్నారు,
ఈ కార్యక్రమంలో మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మల మైసయ్య రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాయిలాపురం నాగమణి, చేగుంట మండల అధ్యక్షులు చింతకింది బాలఎల్లం,
మాలల హక్కుల సాధన సమితి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఒత్తిడిని జయించండి, స్వేచ్ఛగా జీవించండి...

**- క్షణికావేశంలో జీవితాలను కోల్పోవద్దు...**
**- మానసిక నిపుణులు రమణారెడ్డి....**

**కబురు న్యూస్, ప్రతినిధి,వీణవంక, సెప్టెంబర్ 13.**
వీణవంక మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లలో విద్యార్థులకు శుక్రవారం ఆత్మహత్యల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వీణవంక



పిహెచ్సి వైద్యులు డాక్టర్ వరుణ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని సమస్యలను అధిగమించుటకు తల్లిదండ్రులకు , స్నేహితులకు అధ్యాపకులకు , డాక్టర్ లకు తెలియపరచాలని అన్నారు . ఆత్మహత్య క్షణిక ఆవేశంతో తీసుకునే నిర్ణయం, కుటుంబానికి హాని కలిగించే నిర్ణయాలు తీసుకోవద్దని జీవితం అనేది దేవుడిచ్చిన వరమని విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు ఆశలు నెరవేర్చే విధంగా చదువుపై శ్రద్ధ చూపి ముందుకు సాగాలని కోరారు. మానసిక నిపుణులు రమణాకర్ రెడ్డి మాట్లాడుతూ.... ఆత్మహత్య అనేది మానసిక ఒత్తిడి నుండి ఉద్భవించునని మానసిక ఒత్తిడి నివారణకు కొన్ని శారీరక వ్యాయామాలు చేస్తే ఒత్తిడి దూరం చేసుకోవచ్చుని , డ్రగ్స్ కు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి , లైబ్రేరియన్ రామ్మోహన్ , అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## గణనాధునికి ప్రత్యేక పూజలు...



**భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన....**

**కబురు న్యూస్,శంకర పట్నం సెప్టెంబర్ 13**
గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరా పట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు గ్రామాల్లో నెలకొల్పిన బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొలంగూర్ గ్రామంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..

**కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, సెప్టెంబర్ 13.**
హుజురాబాద్ స్థానిక ఎమ్మెల్యే ఇంటిపై జరిగిన దాడిని నిరసిస్తూ చల్లూరు లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అరికెపూడి గాంధీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్నం చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో రక్షణ భద్రత పూర్తిగా కరువైందని ఎమ్మెల్యే పై పట్టపగలే దాడి జరిగిన రాష్ట్ర ప్రభుత్వం గానీ పోలీస్ వ్యవస్థ గాని నిమ్మకు నీరెత్తినట్టుగా వివరించడం సిగ్గుచేటు రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ప్రశ్నించే వారిపై అణిచివేతలు నిర్బంధాలు రాష్ట్రంలో విపరీతంగాపెరుగుతున్నాయని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిని ప్రోత్సహించే దిశగా పోలీసు వ్యవస్థకు ఆదేశాలు జారీ చేస్తున్నారని నాడు



స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో నిర్బంధాలు ఎన్నో కేసులకు వెనకడకుండా స్వరాష్ట్ర సాధనకై పోరాటం చేసిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల తో చెలగాటమాడితే భవిష్యత్ అంధకారంలోకి నెట్టే విధంగా తగు చర్యలు ఉంటాయని దాడికి పాల్పడిన అరికెపూడి గాంధీకి దాన్ని ప్రోత్సహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుహెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చల్లూరు గ్రామ మాజీ ఎంపిటిసి ఎలవేని మల్లయ్య ,రామిడి సంపత్ రెడ్డి, జక్కు నారాయణ,దండి తిరుపతి ,నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఆవునూరి జీవన్, ఎలకపల్లి నగేష్, బైరెడ్డి సుభాస్కర్ రెడ్డి, పసియుద్దీన్ ఈదునూరి అనిల్, బొంగోని అనిల్ కుమార్,చేన్నవేని నాగరాజు, అజాం, షోయబ్,అరుణ్, రాహుల్,అభిలాష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు..





**కబురు న్యూస్,ప్రతినిధి, వీణవంక, సెప్టెంబర్ 13.**
వీణవంక మండలంలోని ఘన్ముక్ల మోడల్ స్కూల్లో శుక్రవారం ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కలెక్టర్ గా సేవలందిస్తూ, విద్యా వైద్యం ఉపాధి పేరిట సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ, బసంత్ నగర్ లో తండ్రి స్మారకార్థం కంటి ఆసుపత్రి నెలకొల్పి, ఉచిత కంటి వైద్య శిబిరాలను గ్రామ గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ.... ప్రస్తుతం నడుస్తున్న కంప్యూటర్ విద్యార్థులు సెల్ఫోన్ ఎక్కువ వాడుకోవడం జరుగుతుందని, పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ లో రావడం వల్ల కంటి చూపు సమస్యలు ఎక్కువ రావడం జరుగుతుందని, అధునాతన పద్ధతులతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న ఆలయ ఫౌండేషన్ అధినేత పరికిపండ్ల నరహరి ఐఏఎస్ కు, ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులకు, కంటి వైద్యులకు సిబ్బందికి, మోడల్ స్కూల్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు గుణ సాగర్ నేత, అందే కుమార్, కంటి వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు:



కబురు న్యూస్,పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగుండం:సెప్టెంబర్ 13:

హైదరాబాదులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య జరుగుతున్న యుద్ధ వాతరణం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టులను నిరసిస్తూ... మాజీ మంత్రి హరీష్ రావు బి అర్ ఎస్ పార్టీ నాయకులు అందరూ తరలి రావాలనే పిలుపు మేరకు రామగుండం పట్టణంలో శుక్రవారం ఉదయం 5 గంటలకు రామగుండం బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకులను రామగుండం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు.అరెస్ట్ అయిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, అంతర్గం మండలం మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ, 1వ డివిజన్ కార్పొరేటర్ మూదం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి శివరాత్రి గంగాధర్, మైనారిటీ ప్రెసిడెంట్ ఎండి అత్తారిద్దీన్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆశాది వేణుగోపాల్ అరెస్టు ఐనా వారిలో ఉన్నారు.

## జమ్మికుంట లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న పట్టణ సిఐ వరగంటి రవి

కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట సెప్టెంబర్ 13

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో జమ్మికుంట లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి ని స్థాపించడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఎస్సై ఆరోగ్యం లు హాజరై ప్రజలకు భోజనాలు వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి ఆరుకాల వీరేశలింగం రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజమౌళి మరియు రైస్ మిల్లు మరియు కాటన్ మిల్లు వ్యాపారస్తులు దిండుగాల మల్లయ్య.వోల్లాల మల్లన్న అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సుబ్బారావు పాల్గొన్నారు జమ్మికుంట లారీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పొనగంటి మల్లయ్య ప్రెసిడెంట్ రామస్వామి జనరల్ సెక్రెటరీ రియాజ్ సెక్రెటరీ గుండారపు రాజేందర్ వైస్ ప్రెసిడెంట్ జంట్యాలరాజేందర్ కోశాధికారి అమృత కోటేశ్వర్ లారీ యజమానులు డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు



## గణపతి మండపాలకు బియ్యం పంపిణీ చేసిన యువ నాయకులు అమృత ప్రభాకర్...

కబురు న్యూస్, ప్రతినిధి,వీణవంక, సెప్టెంబర్ 13.





వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం గణపతి నవరాత్రుల సందర్భంగా గణపతి మండపాలకు యువ నాయకులు అమృత ప్రభాకర్ బియ్యం పంపిణీ చేశారు.వీణవంక మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, రజక కాలనీ,మేదరి వాడ, గణపతి మండపాలకు 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. అలాగే పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్నటువంటి గణపతి మండపానికి 3000 రూపాయలు అందజేశారు. అనంతరం యువ నాయకులు అమృత ప్రభాకర్ మాట్లాడుతూ... గణపతి నవరాత్రుల సందర్భంగా గణపతి మండపాలకు బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగిందని, అన్ని దానాల కన్నా, అన్నదానం మిన్నా, అనే నానుడితో 50 కిలోల చొప్పున గణపతి మండపాలకు బియ్యం అందజేశామన్నారు.గణేష్ ని కృపతో గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపతి మండప నిర్వహకులు యువ నాయకులు, అమృత ప్రభాకర్,సమిండ్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏచూరి మరణం పేద, కార్మిక వర్గాలకు తీరని లోటు....

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**




కబురు న్యూస్, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పేద, కార్మిక వర్గాలకు తీరని లోటని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఎమర్జెన్సీ సమయంలో హక్కుల కోసం బలంగా పోరాడారని గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నో ప్రజా సమస్యలను సభ ముందుకు తీసుకొచ్చారని తెలిపారు. ఆయన ప్రతీ అడుగు పేదలు, పీడితులు, కార్మికుల పక్షాన వేశారని తెలిపారు. సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి సమతా సైనిక దళ్ పక్షాన సానుభూతి వ్యక్తం చేశారు.

# పవర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో సీఎంను కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్:

– పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కృతజ్ఞతలు:

–త్వరగా ప్లాంటు నిర్మాణం చేయాలని కోరిన ఎమ్మెల్యే...



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగుండం: సెప్టెంబర్ 13:కబురు న్యూస్,

పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మూతపడే దశకు చేరుకున్న 62. 5 మెగావట్ల బి–థర్మల్ పవర్ ప్లాంట్ స్థానంలో కొత్త ప్లాంటు ఏర్పాటుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో స్థానికులలో ఉపాధి ఆశలు మొదలయ్యాయి. ఈ మేరకు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ నియోజకవర్గ ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.ప్లాంట్ ఏర్పాటు విషయంలో గత కొంతకాలం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకురావడంతో గత నెల 31న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ పలువురు నేతలు ప్లాంటును సందర్శించారు. పాత ప్లాంటు స్థానంలో 1 800 మెగావాట్ల నూతన ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా ప్లాంట్ ఏర్పాటు విషయంలో సాధ్యాసాధ్యాలపై డైరెక్టర్లు, ఇంజనీర్లు పాల్గొని ప్లాంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీంతో రానున్న రోజుల్లో కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఒక అడుగు పడినట్లు అయింది. దీంతో పవర్ ప్లాంట్ కు సంబంధించి అన్ని రకాల వనరులు స్థలం, నీరు, బొగ్గు, రవాణా తదితరుల సదుపాయాలు ఇక్కడ ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జెన్ కో ఆధ్వర్యంలో కానీ సింగరేణి సారథ్యంలో గాని పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వీలైనంత త్వరగా పవర్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే సీఎంను కోరినట్లు తెలిపారు. ప్లాంటు ఏర్పాటు వల్ల భవిష్యత్తులో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందుతాయన్నారు. అంతే కాకుండా పారిశ్రామికంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం దృష్టికి తీసుకువెళ్లామని, ఈ విషయంలో సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నీ కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్:**

రామగుండంలో ఉన్న సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి కోరారు. మెడికల్ కాలేజ్ లో మరిన్ని సకల సదుపాయాలతో పాటు నర్సింగ్ కాలేజ్, పారా మెడికల్, ఫిజియోథెరపీ కాలేజ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని కోరారు. తద్వారా హెల్త్ యూనివర్సిటీగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ఇక్కడున్న పారిశ్రామిక కాలుష్యం నేపథ్యంలో తీవ్రమైన ఇబ్బందులు ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అధునాతన సౌకర్యాలతో వైద్య సదుపాయం అందిస్తే కార్మిక కర్షక కుటుంబాలు ఆరోగ్యంగా సంతోషంగా ఉంటాయన్నారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి... ఎంపీడీవో బషరుద్దిన్

**మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా విద్యాధికారి**

కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 13

ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రత తప్పనిసరి పాటించాలని మండల అభివృద్ధి అధికారి బషిరుద్దీన్ అన్నారు. బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఎంపీవో గ్రామంలోని పలు కాలనీలను పరిశీలించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా విద్యాధికారి రాజు పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల తరగతులను ఆయన పరిశీలించి విద్యార్థులను పాఠశాలలో సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాఘవేంద్రరావు, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ షాబుద్దీన్, అంగన్వాడీ టీచర్లు శివగంగ, సరిత, అనురాధ, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు యూనివర్సల్ విద్యార్థుల ఎంపిక:



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:పాలకుర్తి: సెప్టెంబర్ 13కబురు న్యూస్,

రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల0 గన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామ పంచాయితీ పరిధి లోని ప్రముఖ పాఠశాల ఐనా యూనివర్సల్ ఐఐటి ఫౌండేషన్ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....సెప్టెంబర్ 1వ తేదీన గోదావరిఖని డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన జూనియర్ బేస్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 14 ,15 ,16, వ తేదీలలో నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలకు కే.రామ్ చరణ్ ,ఏ. సిద్ధార్థ్ లు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారనీ ,ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నమని,భవిష్యత్ లో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాలకు, గురువులకు,తల్లితండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు అందించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్, ప్రిన్సిపాల్ సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మహిళల ఆరోగ్య రక్షణే ప్రభుత్వాల లక్ష్యం..

- అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టిక ఆహారం...
- మండల ప్రత్యేక అధికారి నాగార్జున...

కబురు న్యూస్,శంకరపట్నం సెప్టెంబర్ 12



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారుల మహిళల ఆరోగ్య లక్ష్యం పెట్టుకుని అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారాలను అందించి వారి ఆరోగ్యాన్ని సంరక్షించడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి నాగార్జున అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని, కేశవపట్నం, రాజాపూర్, గ్రామంలో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నాగార్జున మాట్లాడారు. అంగన్వాడి కేంద్రల ద్వారా ప్రభుత్వాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పౌష్టికాహారాన్ని ఆహార అందిస్తుందని, అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు విద్యతోపాటు పౌష్టికాహారాన్ని, మహిళలకు పౌష్టికాహారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం, కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల కు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చందు, మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్, ఎంఎల్ హెచ్ పి డాక్టర్ మనోచిత్ర, అంగన్వాడి సూపర్వైజర్లు కవిత, స్రవంతి, అంగన్వాడీ టీచర్లు సోనీ, పద్మ, సుమలత ,కుమారి పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య, అంగన్వాడి సూపర్వైజర్ కవిత, జీవసాధన, మహిళా సంఘం సిఐలు సమ్మయ్య, రజిని, ఏఎన్ఎం స్వర్ణ, ఆశా భాగ్య మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇసుక డెలివరీకి 3 వేల లారీలు

## గనులశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న యజమానులు

## రవాణా ఛార్జీల ఖరారుపై కసరత్తు



కబురు న్యూస్, అమరావతి::సెప్టెంబర్ 13

ఉచిత ఇసుక విధానంలో భాగంగా వినియోగదారులపై రవాణా ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ చేసుకున్నప్పుడే.. ఇంటి వద్దకు డెలివరీ కావాలనుకునే వాళ్లు ఆప్షన్ ఇస్తే, లారీలో ఇసుక సరఫరా చేయనున్నారు. ఇందులో భాగంగా రీచ్‌లు, స్టాక్ పాయింట్ల నుంచి వినియోగదారుల ఇళ్లకు ఇసుక రవాణా చేసేందుకు ఆసక్తి ఉన్న లారీల యజమానులు.. గనులశాఖ వద్ద రిజిస్టర్ చేసుకోవాలని జిల్లాల్లో కలెక్టర్లు ఆదేశించారు. దీంతో అన్ని జిల్లాల్లో కలిపి ఇప్పటికి 3 వేల లారీల యజమానులు తమ వాహనాల వివరాలను నమోదు చేయించుకున్నారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇవన్నీ జీపీఎస్ ఉన్నవి కావడంతో.. ఇసుక దారిమళ్లకుండా వినియోగదారుడి వద్దకే చేరుతుందా? లేదా అనేది నిఘా ఉంచేందుకు వీలుంటుందని గనులశాఖ వర్గాలు చెబున్నాయి.అనుమతి ఇచ్చాక అధికారికంగా

ఇసుక డోర్ డెలివరీకి వాహనదారులు వసూలు చేయాల్సిన ఛార్జీలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. రీచ్, స్టాక్ పాయింట్ నుంచి 10 కి.మీ.లోపు దూరమైతే.. టన్నుకు, కిలోమీటరుకు రూ.12 చొప్పున ధర నిర్ణయించాలని ప్రతిపాదిస్తున్నారు. దూరం పెరిగే కొద్దీ ధర తగ్గనుంది. గరిష్ఠంగా 40 కి.మీ. కంటే ఎక్కువ దూరముంటే టన్నుకు, కిలోమీటరుకు రూ.6 చొప్పున ధర నిర్ణయించనున్నారు. ఈ ఛార్జీలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చాక అధికారికంగా ఖరారు చేయనున్నారు.

### వచ్చేవారం నుంచి ఆన్‌లైన్ బుకింగ్?

ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ సదుపాయాన్ని వచ్చే వారం ఆరంభించే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. దీని కోసం ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్, అదే పేరుతో యాప్‌ను గనులశాఖ సిద్ధం చేసింది. ఇందులో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నారు. త్వరలో ఈ పోర్టల్, యాప్‌ల పనితీరును సీఎం చంద్రబాబుకు వివరించి.. ఆయన ఆమోదం తర్వాత అధికారికంగా వీటిని ఆరంభించనున్నారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ తెలియని వారికి, గ్రామ, వార్డు సచివాలయాల్లో సిబ్బంది బుకింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా అన్ని జిల్లాల నుంచి కొందరు ఉద్యోగులను ఎంపికచేసి, విజయవాడ తీసుకొచ్చి ఒకరోజు మాస్టర్ శిక్షణ ఇచ్చారు. వీరు ఆయా జిల్లాల్లో మిగిలిన సిబ్బందికి శిక్షణ ఇస్తారు.

### పర్యావరణ అనుమతుల్లో జాప్యం..

నదుల్లో వరద ప్రవాహం తగ్గాక వచ్చే నెల నుంచి రీచ్‌ల్లో తవ్వకాలు జరిపి నేరుగా ఇసుక విక్రయించనున్నారు. ఇందుకు పలు రీచ్‌లను ఎంపికచేసి వాటికి పర్యావరణ అనుమతులు తీసుకోనున్నారు. పట్టా భూముల్లో తవ్వకాలకు పర్యావరణ అనుమతుల(ఈసీ) అవసరముంది. ప్రస్తుతం ఈసీలు పొందే అవకాశం లేకుండాపోయింది. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేసే రాష్ట్రస్థాయి పర్యావరణ మదింపు సంస్థ (సియా) ఈ అనుమతులు ఇస్తుంది. గనులశాఖ నుంచి వచ్చే ప్రతిపాదనలను తొలుత రాష్ట్రస్థాయి ఎక్స్‌పర్ట్ అప్రైజర్ కమిటీ (ఎస్ఈఏసీ) పరిశీలిస్తుంది.

# వరదలతో నష్టం..

## ఆర్అండ్‌బి శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

**ఏపీ సచివాలయంలో రహదారులు భవనాలు శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు.**



కబురు న్యూస్, అమరావతి: :సెప్టెంబర్ 12

రాష్ట్ర సచివాలయంలో రహదారులు భవనాలు శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టం అంచనాపై అధికారులతో సీఎం చర్చించారు. మధ్యాహ్నం విజయవాడలోని కలెక్టర్ కార్యాలయానికి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లనున్నారు. వరద బాధితులకు సహాయంలో భాగంగా బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ ఏజెన్సీల ప్రతినిధులతో సీఎం మాట్లాడనున్నారు.

### 18న ఏపీ క్యాబినెట్ సమావేశం

ఈనెల 18న సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరగనుంది. అమరావతిలోని సచివాలయంలో ఉదయం 11 గంటలకు క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఈనెల 15 సాయంత్రం 4 గంటల్లోగా దీనికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని ప్రభుత్వం అన్నిశాఖలకు ఆదేశాలు జారీ చేసింది.

# తెదేపాలో చేరిన జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్

కబురు న్యూస్,జగ్గయ్యపేట ::సెప్టెంబర్ 12



ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాలిటీ తెదేపా వశమైంది. మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జగ్గయ్యపేట వైకాపా మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు, వైకాపా శ్రేణులు తెదేపాలో చేరారు. జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఆయనతోపాటు పలువురు వార్డు కౌన్సిలర్లు పార్టీలో చేరారు. 7వ వార్డు కౌన్సిలర్ పూసపాటి సీతారావమ్మ దంపతులు, 31వ వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, కుమారుడు కృష్ణ, 23వ వార్డు కౌన్సిలర్ డి.రమాదేవి దంపతులు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి నారా లోకేశ్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కూడా పార్టీ వీడతారనే ప్రచారం ఉందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య ఈసందర్భంగా తెలిపారు. అది ఆయన వ్యక్తిగత నిర్ణయంగా పేర్కొన్నారు. జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఇక తెదేపా కైవసం చేసుకుందని తెలిపారు. అంతకుముందు 14మంది కౌన్సిలర్లు తెదేపాకు, 17మంది వైకాపాకు ఉన్నారన్న శ్రీరామ్ తాతయ్య... తాజా చేరికలతో తెదేపా బలం 18కి పెరిగిందని, వైకాపా బలం 13కి పడిపోయిందన్నారు. వైకాపా విధానాలు నచ్చకే చాలామంది ఆ పార్టీని వీడుతున్నారని అన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు విమర్శించారు.

# రూ.2.70 కోట్ల కరెన్సీతో గణనాథుడికి ప్రత్యేక అలంకరణ



కబురు న్యూస్,నందిగామ :సెప్టెంబర్ 12

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా కొలువైన గణనాథుడు పూజలు అందుకుంటున్నాడు. పలువురు తమ అభిరుచికి తగినట్లుగా ఏర్పాటు చేసిన మండపాలతోపాటు విభిన్న రూపాల్లో గణపతులను పూజిస్తున్నారు. ఈ కోవలోనే ఎన్టీఆర్ జిల్లా నందిగామలో కొలువైన పార్వతీపుత్రుడు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని వాసవీ మార్కెట్‌లో 42వ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. గణపతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారిని రూ.2.70 కోట్ల కరెన్సీతో ప్రత్యేకంగా అలంకరించారు. దీంతో భక్తులు మహాగణపతిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత శంకర్ గౌడ్ సార్ కు ఘనంగా సన్మానం చేసిన సిరిసిల్ల పట్టణ న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూటర్లు యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో

రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీఎస్ ఎస్ ఉన్నత పాఠశాల కుసుమ రామయ్య శివనగర్ స్కూల్ టీచర్ పాకాల శంకర్ గౌడ్ సార్ కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం 2024 అవార్డు వచ్చిన శుభ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ యూనియన్ తరపున శంకర్ గౌడ్ సార్ ను సన్మానించడం జరిగింది ఇట్టి సన్మాన కార్యక్రమం లో మా యూనియన్ గౌరవాధ్యక్షులు ,ఆడెపు రవీందర్ యూనియన్ అధ్యక్షులు ఎల్లే రాజేంద్రప్రసాద్ ,ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు ,కోశాధికారి బొద్దుల బాలకృష్ణ , గౌరవ సలహాదారులు బైరి దేవదాస్ , కార్యవర్గ సభ్యులు రాగుల వేణుగోపాల్ ఆడేపు రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని మనకు విద్య నేర్పిన టీచర్లను గౌరవించుకోవడం మన సంప్రదాయమని మన తల్లిదండ్రులు తర్వాత మనకు ఉపాధ్యాయులు మనతోనే ఎక్కువసేపు ఉంటారని ఉపాధ్యాయులు నేర్పిన విద్య వలన ఎంతోమంది పెద్దపెద్ద డాక్టర్లు ఎంతోమంది సైంటిస్టులు ఉదాహరణకు అబ్దుల్ కలాం కూడా ఒకప్పుడు పేపరు వేసి చదువుకొని ఎంత పెద్ద సైంటిస్ట్ అయ్యాడని మాట్లాడారు ఇన్చార్జి హెచ్ఎం మహేందర్ రెడ్డి ,పీఈటి దేవత ప్రభాకర్, కుమ్మరి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, సమ్మయ్య, రాములు ,నసిరుద్దీన్, లక్ష్మీనారాయణ ,సంధ్యారాణి, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



- దేవినేని అవినాష్, జోగి రమేష్‌లకు సుప్రీంలో ఊరట
- దర్యాప్తునకు సహకరించండి..పాస్‌పోర్టులు సరెండర్ చేయండిసుప్రీం ఆదేశం
- టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్, జోగి రమేష్‌లకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది.



కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 12

# టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసు

ఈ కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ముందస్తు బెయిల్ ను నిరాకరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు వైసీపీ నేత దేవినేని అవినాష్, మాజీ మంత్రి జోగి రమేష్.. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. దేవినేని అవినాష్, జోగి రమేష్ లకు రక్షణ కల్పించాలని సూచించింది.. మరోవైపు.. ఈ కేసు విచారణకు దేవినేని అవినాష్, జోగి రమేష్ సహకరించాలని పేర్కొంది.. ఇదే సమయంలో దేవినేని అవినాష్, జోగి రమేష్ తమ పాస్‌పోర్ట్‌ను హ్యాండోవర్ చేయాలని స్పష్టం చేసింది.. అయితే, వైసీపీ నేతల తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు కపిల్ సిబాల్.. ఇక, ఏపీ ప్రభుత్వం తరఫున ముకుల్ రోహిత్గి , సిద్దార్థ లూత్రా తమ వాదనలను సుప్రీంకోర్టులో వినిపించారు.. కాగా, టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో జోగి రమేష్, దేవినేని అవినాష్‌కు కాస్త ఊరట దక్కినా.. పాస్‌పోర్ట్‌ను హ్యాండోవర్ చేయాలని స్పష్టం చేసింది. దేవినేని అవినాష్, జోగి రమేష్‌తో పాటు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాంకు మధ్యంతర రక్షణ కల్పించాలని సూచించింది సుప్రీంకోర్టు.. మధ్యంతర రక్షణ కల్పించిన సుప్రీం.. పాస్‌పోర్టులను 48 గంటల్లో అప్పగించాలని సూచించింది.. నలుగురు విచారణకు పూర్తిగా సహకరించాలని పేర్కొంది.. ఇక, కేసు తదుపరి విచారణ నవంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది.. ముందస్తు బెయిల్‌పై నవంబర్ 4న తేల్చనుంది సుప్రీంకోర్టు.. కానీ, అప్పటి వరకు అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది.. వైకాపా నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాశ్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. 24 గంటల్లో దర్యాప్తు అధికారులకు పాస్‌పోర్టులు అందించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. తెదేపా కేంద్ర కార్యాలయం, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో జోగి రమేశ్, దేవినేని అవినాశ్‌కు నిందితులుగా ఉన్నారు. ముందస్తు బెయిల్ కోసం వారు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. పాస్‌పోర్టులు అప్పగించాలని.. దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దర్యాప్తు అధికారులు ఎప్పుడు పిలిస్తే అప్పుడు విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. సాంకేతిక కారణాలతో ఇవాళ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టలేకపోతున్నామని ధర్మాసనం తెలిపింది. దర్యాప్తునకు సహకరించకపోతే రక్షణ ఉండదని జస్టిస్ సుధాన్షు దులియా, జస్టిస్ అమానుల్లా ధర్మాసనం స్పష్టం చేసింది.

# మర్డర్ కేసు ఛేదన..మత్తువదలరా-2

## హాలీవుడ్ ఈవెంట్‌లో దేవర ప్రదర్శన

### అభిమానుల్లో జోష్ పెంచిన వార్త



**కబురు సినిమా సెప్టెంబర్ 13..**
ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర'భారీ అంచనాల మధ్య 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త అభిమానుల్లో జోష్ నింపుతోంది. హాలీవుడ్‌లో జరగనున్న ఓ ఈవెంట్లో 'దేవర'ను ప్రదర్శించనున్నారు. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజెలిస్‌లో జరగనున్న అతిపెద్ద జానర్ ఫిల్మ్ ఫెస్టివల్ 'బియాండ్ ఫెస్ట్'లో 'దేవర'ను ప్రదర్శించనున్నారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు ఈ ఈవెంట్ జరగనుంది. సెప్టెంబర్ 26 సాయంత్రం ఈజిప్టియన్ థియేటర్‌లో ఈ సినిమాను హాలీవుడ్ ప్రేక్షకులు, ప్రముఖులు దీన్ని వీక్షించనున్నారు. దీనికోసం ఎన్టీఆర్ సెప్టెంబర్ 25న అమెరికా వెళ్లనున్నారని సినీవర్గాలు తెలిపాయి. ఈ విషయం తెలిసిన అభిమానులు తెగ సంబరపడుతున్నారు. తాజాగా దీని ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఎన్టీఆర్ సినిమాపై అంచనాలు పెంచేశారు. 'దేవర' విజువల్స్ అద్భుతంగా ఉంటాయన్నారు. చివరి 40 నిమిషాల సినిమా విశేషంగా ఆకట్టుకుంటుందని తెలిపారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి వస్తున్నారు. సైఫ్ అలీఖాన్ కీలకపాత్రలో కనిపించనున్నారు. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ సినిమా ప్రీసేల్ బుకింగ్స్‌లోనే పలు రికార్డులు సొంతం చేసుకుంది. నార్త్ అమెరికన్ బాక్సాఫీస్‌లో అత్యంత వేగంగా టికెట్ల ప్రీసేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచింది. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ కూడా మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.

**కబురు సినిమా సెప్టెంబర్ 13..**
కొనసాగింపు సినిమాలకు, ఫ్రాంఛైజీలకు తెలుగు చిత్రసీమ బాగా అలవాటుపడిపోయింది. ఆ కోవలో రూపొందిన చిత్రమే మత్తు వదలరా2. ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు శ్రీ సింహా కథానాయకుడిగా మత్తు వదలరాతో పరిచయమై మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఆ చిత్రానికి కొనసాగింపుగా అదే బృందం చేసిన ప్రయత్నమే మత్తువదలరా2. డెలివరీ ఏజెంట్స్ ఉద్యోగాలు ఊడటంతో బాబూ మోహన్ (శ్రీసింహా), యేసు (సత్య) ఎన్నో పాట్లు పడి హై ఎమర్జెన్సీ టీమ్‌లో స్పెషల్ ఏజెంట్స్‌గా చేరతారు. కిడ్నాప్ కేసుల్ని ఛేదించి, నిందితుల్ని పట్టుకోవడంలో ఆరితేరిపోతారు. ఆ క్రమంలోనే చేతివాటం ప్రదర్శిస్తూ కొద్ది మొత్తంలో డబ్బు తస్కరిస్తూ ఎవ్వరికీ అనుమానం రాకుండా జాగ్రత్త పడుతుంటారు. ఇలా కొంచెం కొంచెం సంపాదన ఎంత కాలమని, కొడితే కుంభ స్థలాన్ని కొట్టాలని ఓ నిర్ణయానికొస్తారు. ఆ సందర్భంలోనే ఓ కిడ్నాప్ కేసు వస్తుంది. రూ.2 కోట్లు లావాదేవీలతో ముడిపడిన కేస్ అది. ఆ కేసును ఛేదించి, దాంతో సంబంధం ఉన్న రూ.2 కోట్లు సొంతం చేసుకుకోవాలనే వ్యూహంతో రంగంలోకి దిగుతారు. కానీ, అనూహ్యంగా కిడ్నాప్‌నకు గురైన యువతి వీళ్ల కారులోనే శవమై తేలుతుంది. వీళ్లే కిడ్నాప్ చేశారనే రుజువుతో కూడిన ఓ వీడియో కూడా బయటికొస్తుంది. మరింతకీ ఆ హత్య చేసిందెవరు? ఈ కేస్ నుంచి బాబు మోహన్, యేసు బయట పడ్డారా? లేదా? డబ్బు సంపాదించాలనే వీళ్ల కోరిక నెరవేరిందా అన్నదే చిత్ర కథ. కొనసాగింపు చిత్రం అనగానే అంతకుముందు వచ్చిన సినిమాతో పోల్చి చూడటం మొదలవుతుంది. అయితే కథ, కథనాల పరంగా మెరుపులు లేకపోవడం ఈ సినిమాకి ప్రధాన లోపం. తొలి సినిమా తరహాలోనే బాబూ మోహన్, యేసుదాసుకి డబ్బుపై ఆశ పుట్టడం, తస్కరణ కోసం ప్లాన్ చేయడం, తీరా కథ అడ్డం తిరిగి




సమస్యల్లో చిక్కుకోవడం, వాటినుంచి బయట పడేందుకు పడే పాట్లు, ఆ పాట్లు పుట్టించే హాస్యం. ఇదే మత్తువదలరా2 కూడా. తొలి సినిమాలోని 'ఓరి నా...' సీరియల్ ఇందులోనూ కొనసాగుతుంది. కాకపోతే, ఈసారి రచనలో బలం లేకపోవడంతో తొలి సినిమా స్థాయిలో సహజంగా, ఆ మోతాదులో హాస్యం పండదు. డెలివరీ ఏజెంట్స్ కాస్త స్పెషల్ ఏజెంట్స్ ఎలా అయ్యారో, వాళ్ల తస్కరణ ఈసారి ఎలా సాగుతుందో చూపిస్తూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఆ సన్నివేశాలన్నీ నవ్వుల్ని పంచుతాయి. రూ.2 కోట్లతో ముడిపడిన కిడ్నాప్ వ్యవహారం నుంచే కథలో డ్రామా మొదలవుతుంది. ఊహించని విధంగా ఆ కిడ్నాప్ కేసు ప్రధాన పాత్రధారుల మెడకు చుట్టుకోవడం, దాన్నుంచి వాళ్లు బయట పడేందుకు చేసే ప్రయత్నాలు ఆకట్టుకుంటాయి. విరామ సన్నివేశాలు కథకి మంచి మలుపునిస్తూ ద్వితీయార్థంపై ఆసక్తిని పెంచుతాయి. హత్య కేసు నుంచి ఆ ఇద్దరూ ఎలా బయట పడతారన్నది ద్వితీయార్థంలో కీలకంగా మారుతుంది. తాము ఆ కేసులో ఎలా ఫ్రేమ్ అయ్యామో ప్రధాన పాత్రధారులు కనుక్కుంటూ, అసలు సూత్రధారులెవ్వరో కనిపెట్టే క్రమం సినిమాని ఓ ఇన్వెస్టిగేషన్ డ్రామాగా మార్చేసింది. ఆ క్రమంలో కామెడీ మోతాదు తగ్గిపోయినట్టు అనిపిస్తుంది. మొత్తంగా వన్ లైనర్స్‌తో కూడిన పంచ్‌లు, సత్య చేసే అల్లరి, ట్రెండీ డైలాగ్స్, అగ్ర తారల సినిమాలకి సంబంధించిన రెఫరెన్సులు సినిమాని సందడిగా మార్చేశాయి. ఈ తరహా చిత్రాల్లో చమత్కారాన్ని ఆస్వాదించాలి కానీ, తర్కం గురించి ఆలోచించకూడదు.కాల భైరవ సంగీతం చిత్రానికి ప్రధాన బలం. కెమెరా, ఎడిటింగ్ విభాగాలూ చక్కటి పనితీరుని కనబరిచాయి. దర్శకుడు రితేష్ రాణా మార్క్ సంభాషణలు నవ్విస్తాయి.కథనం పరంగానే పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. నిర్మాణం ఉన్నతంగా ఉంది.

## రాధాకృష్ణల లవ్ స్టోరీ... భలే ఉన్నాడే



**కబురు సినిమా సెప్టెంబర్ 13..**
కథానాయకుడు రాజ్‌తరుణ్ వరుస సినిమాలతో బాక్సాఫీస్ ముందు సందడి చేస్తున్నా.. ఏ ఒక్కటీ ప్రేక్షకుల మెప్పు పొందలేకపోతుంది. ఈ క్రమంలోనే 'భలే ఉన్నాడే'తో మరోసారి తెరపైకి వచ్చాడు. ప్రచార చిత్రాలు, పాటలు ఆకట్టుకునేలా ఉండటంతో ప్రేక్షకుల్లో దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. వైజాగ్‌లోని ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందిన కుర్రాడు రాధ (రాజ్‌తరుణ్). శారీ డ్రేపర్ (అమ్మాయిలకు చీర కట్టే వృత్తి)గా పని చేస్తుంటాడు. గుణంలో రాముడు. తల్లి గౌరి (అభిరామి)కి అన్ని పనుల్లోనూ సాయం చేస్తుంటాడు. గౌరి పని చేసే బ్యాంకులోనే కొత్తగా ఉద్యోగంలో చేరుతుంది కృష్ణ (మనీషా). ఆమె కాస్త మోడ్రన్ అమ్మాయి. ప్రేమ, పెళ్లి విషయాల్లో తనకంటూ కొన్ని ఆలోచనలుంటాయి. తను గౌరీ తీసుకొచ్చే లంచ్ బాక్స్ తిని రాధ వంటలకు ఫిదా అయిపోతుంది. రాధ మొహం కూడా చూడకుండానే అతనిపై మనసు పారేసుకుంటుంది. రాధ కూడా కృష్ణను చూడకుండానే లంచ్ బాక్స్ ద్వారా ఆమె పంపే లేఖలు చదువుతూ తనతో ప్రేమలో పడిపోతాడు. అయితే ఇద్దరూ ఒకరికొకరు పరిచయమయ్యాక కూడా కృష్ణ అవకాశమిచ్చినా రాధ తన హద్దుల్లోనే ఉంటాడు. వీళ్లిద్దరూ పెద్దల అంగీకారంతో పెళ్లికి సిద్ధమవ్వగా.. నిశ్చితార్థం సమయంలో కృష్ణ స్నేహితురాలు ఆమెకు ఓ విషయం చెబుతుంది. దీంతో కృష్ణకు రాధ వ్యక్తిత్వంపై అనుమానం ఏర్పడుతుంది. ఈ క్రమంలోనే అతను అసలు పెళ్లికి పనికొస్తాడా?లేదా? తెలుసుకునేందుకు ఓ పరీక్షకు సిద్ధమవుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది?రాధ అమ్మాయిలకు దూరంగా ఉండటానికి కారణమేంటి? వీరి పెళ్లికథ సుఖాంతమైందా అన్నదే కథ. రాముడిలా ఉండాలనుకునే కుర్రాడిని అమ్మాయిలు.. చుట్టూ ఉన్న సమాజం ఈ రోజుల్లో ఎలా చూస్తుంది? శారీరక సుఖాన్ని అందించడమే నిజమైన మగతనమా.. మనసిచ్చిన అమ్మాయిని ఏ కష్టం రాకుండా కాపాడుకోవడం మగతనమా? అసలు నిజమైన ప్రేమ ఎలా ఉంటుంది? అనే ప్రశ్నలకు ఈ చిత్రంతో తనదైన శైలిలో స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు దర్శకుడు. ఈతరం యువతకు బాగా కనెక్ట్ అయ్యే కథే. నిజానికి దీంట్లో ఓ బోల్డ్ పాయింట్ ఉన్నా.. దర్శకుడు తను చెప్పాలనుకున్న విషయాన్ని వినోదం, భావోద్వేగాలు మేళవించి వీలైనంత వరకు క్లీన్‌గానే చెప్పే ప్రయత్నమే చేశాడు. ప్రథమార్థం ఓవైపు నాయకానాయికల లవ్‌ట్రాక్‌తో మరోవైపు తల్లీకొడుకుల అనుబంధాలతో సరదా సరదాగా సాగిపోతుంది. రాధ – కృష్ణల ప్రేమ ముదిరి పాకాన పడుతుందో అక్కడి నుంచే కథ మలుపు తిరుగుతుంది. మరి రాధ.. అమ్మాయిలకు దూరంగా ఉండటానికి వెనకున్న కారణమేంటనే నేపథ్యంగా ద్వితీయార్థం సాగుతుంది. ప్రథమార్థంతో పోల్చితే ద్వితీయార్థం చాలా చప్పగా సాగిన అనుభూతి కలుగుతుంది. రాధను పరీక్షించేందుకు కేరళలోని ఓ ఆశ్రమానికి తీసుకెళ్లడం.. అక్కడ వైద్యం పేరుతో శ్రీకాంత్ అయ్యంగార్ చేసే హంగామా కాస్త బోరింగ్. కాకపోతే ఆ ట్రాక్‌లో వచ్చే సింగీతం శ్రీనివాస్, లీలా శాంసన్ ఎపిసోడ్ అందర్నీ హత్తుకుంటుంది. ఇక రాధ, కృష్ణ విడిపోయిన తీరు.. ఆ తర్వాత రాధ పడే మానసిక వేదన కథను భావోద్వేగభరితంగా మారుస్తుంది. ఒక రొటీన్ క్లైమాక్స్‌తో సినిమా ముగుస్తుంది.





## కరణ్ సలహాతో ..తెలుగులోకి జాన్వీ ఎంట్రీ

**కబురు సినిమా సెప్టెంబర్ 13..**
శ్రీదేవి కుమార్తెగా ఇండస్ట్రీకి వచ్చిన జాన్వీకపూర్ వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూనే టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకున్నారు. అయితే ఈ అమ్మడు టాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం వెనక ఓ స్టార్ దర్శకనిర్మాత ఉన్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్‌లో ఎంతో మంది నటీనటులు వారి కెరీర్ గురించి కరణ్ జోహర్ సలహాలు తీసుకుంటూ ఉంటారని టాక్. అలానే జాన్వీకి కూడా కరణ్ ఓ సూచన చేశారట. బీటౌన్‌లో తొలి అవకాశం అందుకున్న తర్వాత జాన్వీ తమిళ, తెలుగులో ఛాన్స్‌లు వచ్చాయని దీంతో ఆమె కోలీవుడ్.. టాలీవుడ్‌లలో దేన్ని ఎంచుకోవాలో కరణ్‌ను సలహా కోరినట్లు సమాచారం. ఎన్టీఆర్ సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇస్తే తెలుగులో మంచి ఛాన్స్‌లు వస్తాయని కరణ్ ఆమెతో చెప్పారట. దీంతో జాన్వీ వెంటనే 'దేవర'ను ఓకే చేసేశారు. కరణ్ సలహా ఈ భామకు కలిసొచ్చినట్లే ఇక్కడ స్టార్ హీరో సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్నారు. ఎన్టీఆర్‌తో సినిమా చేస్తుండగానే మెగా హీరో రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేశారు. నానితో కూడా ఓ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తల వస్తున్నాయి. బీటౌన్‌లో జాన్వీ ఇప్పటి వరకు చిన్న హీరోల సినిమాల్లోనే నటించారు. కానీ, తెలుగులో మాత్రం తొలి సినిమానే ఎన్టీఆర్‌తో ఆడిపాడ నున్నారు. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్‌కు పోటీ ఇవ్వలేని జాన్వీ.. ఇక్కడ మాత్రం టాప్ లిస్ట్ హీరోయిన్స్‌కు గట్టిపోటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'దేవర'లో ఇప్పటి వరకు రిలీజైన పాటల్లో జాన్వీ అందానికి, డ్యాన్స్‌కు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. తాజాగా రిలీజైన 'దావుదీ..' సాంగ్‌లో ఎన్టీఆర్‌తో సమానంగా డ్యాన్స్ వేసిందని ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. దీంతో ఈ సినిమా విడుదలయ్యాక జాన్వీ మరిన్ని అవకాశాలు అందుకోవడం ఖాయమని వారు భావిస్తున్నారు.

## దర్శకుడు టీజే జ్ఞానవేల్ రాజా మరో ప్రయోగం

**కబురు సినిమా సెప్టెంబర్ 13..**
**శరవణన్ హోటల్ యజమాని రాజగోపాల్‌పై మూవీ**
జై భీమ్' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపును దక్కించుకున్న దర్శకుడు టీజే జ్ఞానవేల్ రాజా తన తదుపరి ప్రాజెక్టుపై హింట్ ఇచ్చారు. ప్రముఖ హోటల్ శరవణ భవన్ యజమాని పి.రాజగోపాల్, ఆయన వద్ద పనిచేసిన జీవజ్యోతి మధ్య జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'దోశ కింగ్ పేరుతో ఇది తెరకెక్కనున్నట్టు కోలీవుడ్‌లో ప్రచారం సాగుతోంది.'శరవణ భవన్' స్థాపించిన హోటల్స్.. తమిళనాడు రాష్ట్రంలోనే ఎంతో పేరుగాంచాయి. ఈ హోటల్స్ ద్వారా పి.రాజగోపాల్ ఎంతో ఎత్తుకు ఎదిగారు. అయితే, జీవజ్యోతిని ప్రేమించడం, ఆ కారణంగా ఏర్పడిన మనస్పర్థలతో



పి.రాజగోపాల్ నిర్మించుకున్న హోటల్ సామ్రాజ్యం కుప్పకూలి పోవడం, జీవజ్యోతికి, రాజగోపాల్‌కు మధ్య ఉన్న సంబంధం, గొడవలు, ఇతర వివాదాలు, 18 యేళ్ళ న్యాయపోరాటం తర్వాత జీవజ్యోతికి లభించిన విజయం తదితర విషయాలతో ఈ చిత్రం రూపుదిద్దుకోనుంది. ఈ స్క్రిప్టును టీజే జ్ఞానవేల్ సప్తసాగరాలు దాటి ఫేం హేమంత్ రావ్ కలిసి సిద్ధం చేయనున్నారు. పాన్ ఇండియా మూవీగా తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం భాషల్లో రూపొందించనున్నారు. ఇదిలావుంటే, సూర్య హీరోగా నటించిన 'జై భీమ్' చిత్రం తర్వాత టీజే జ్ఞానవేల్ ఇపుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా 'వేట్టయన్' చిత్రాన్ని తెరకెక్కించగా వచ్చే నెల 10వ తేదీన విడుదల కానుంది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com